జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 14 అక్టోబర్ 2026 పేజీలు:07







## బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక

- మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.

వివరాలు 2లో

# ఎస్సై గోపతి సతీష్ కు ప్రశంసా పత్రం




**రామన్నపేట, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)**

రామన్నపేట మండలంలో వివిధ దొంగతనం కేసులను చాకచక్యంగా ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన రామన్నపేట పోలీసులకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ప్రశంసా పత్రాలు అందజేశారు.రామన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న బంగారు ఆభరణాల చోరీ, రాగి చోరీ, మేకల దొంగతనాలతో పాటు పలు కేసులను ఛేదించడంలో ఎస్ఐ గోపతి సతీష్ ఆధ్వర్యంలో సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిందితులను గుర్తించారు.ఈ కేసుల ఛేదనలో చూపిన ప్రతిభను గుర్తించి జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ పోలీసు బృందానికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపతి సతీష్ తో పాటు సిబ్బంది ప్రశాంత్, ప్రవీణ్, సురేష్, సత్యం తదితరులను అభినందించారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని పోలీసు సిబ్బందికి ఎస్పీ సూచించారు. ఎస్పీ నుంచి ప్రశంసా పత్రాలు అందుకోవడంపై రామన్నపేట పోలీసు సిబ్బందిలో హర్షం వ్యక్తమైంది.



# నడిగూడెం విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు!

- సబ్‌స్టేషన్‌కు 8 ఎంవీఏ భారీ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చొరవతో సమస్య పరిష్కారం
- మంత్రి, ఎమ్మెల్యేల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

**నడిగూడెం, అక్టోబర్ 13, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండలంలో గత కొద్ది రోజులుగా రైతులు, ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. నడిగూడెం సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై వెంటనే స్పందించిన మంత్రి, ఎమ్మెల్యే సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మిగతా 2 లో



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఉపేందర్ రెడ్డి

**ఆలేరు అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలేరు పిఏసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మంగళవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత మండపం వద్ద మహా అన్నదానం

**నూతనకల్, అక్టోబర్ 13,(ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా మూడో రోజు దుర్గామాత అన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా మల్లన్న గుడి యూత్ ఆద్వర్యంలో చలువ పందిరిలో కొలువైన అమ్మవారి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కమిటీ సభ్యులు.. ఈ మేరకు బాణాల సత్తిరెడ్డి పేరు మీద వారి కుటుంభ సభ్యుల సహాకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు.. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ప్రజలందరూ ఆయురారోగ్యాలలు, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు.. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారన్నారు... అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సత్తిరెడ్డి కుటుంబ సభ్యులు బాణాల సుమతమ్మ, బాణాల శేఖర్ రెడ్డి, బిక్షం రెడ్డి, తదితర కుటుం సభ్యులు, కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు..

# 11 కెవి విద్యుత్ వైర్లను తన ఇంటిపై బిగించుకున్న లైన్ మెన్

## ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే సమస్య పరిష్కరించాలని గ్రామస్థుల వినతి.



**గుండాల,అక్టోబర్13 (ప్రజా జ్యోతి) :**

కరెంటుతో ఎంత ప్రమాదమో అందరికి తెలుసు. కానీ గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన వ్యక్తి విద్యుత్తు శాఖలో విధులు నిర్వహిస్తుంటాడు. తన ఇంటి పైనుండి వెళ్తున్న 11 కెవి విద్యుత్ వైర్లను ఇంటి స్లాబుపై ఉన్న పిల్లర్లకు, ఇనుప కడ్డీలతో బిగించాడు. ఇది జరిగి సుమారు ఒక పూర్తవుతుంది. ఈ విషయం చూసిన ప్రతి ఒక్కరూ కరెంటుతో ఆటలు ఏంటని, ఆశ్చర్యానికి గురవుతున్నారు.

**విద్యుత్ అధికారులు స్పందించాలి.**

సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి నిబంధనల ప్రకారం ప్రకారం విద్యుతులైన్ ను సురక్షితంగా మార్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# అన్నపూర్ణ రూపంలో కనకదుర్గమ్మ దర్శనం 108 ప్రసాదాలతో అమ్మవారికి మహా నివేదన

**చిట్యాల అక్టోబర్ 13(ప్రజాజ్యోతి);**

చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుచున్నాయి. గులాబి ఎరుపు వస్త్రంలో మంగళవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. 108 రకముల ప్రసా దములతో విశేషంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్ పర్సన్ పందిరి గీత రమేష్ విచ్చేశారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమ పూజలు జరిపారు. ఆలయ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అర్చకత్వంలో పూజాదికాలు జరిగాయి. దేవస్థానం కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, బెలిదె సత్యనారాయణ, ఏళ్ల మాధవి బయ్యన్న, కుమ్మర దేవి రవి, ఆలయ అధికారి ఏనుగు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక

మొదటిపేజీ తరువాయి

బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఆటపాటల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు,ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని నింపుతుందని తెలిపారు.మహిళలందరూ కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పండుగలను కాపాడుకుంటూ,మన సం ప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.ఎచ్.హన్మంత రెడ్డి,మహిళా కౌన్సిలర్లు,మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా ఆర్పీలు పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

# క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**నూతనకల్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):**

క్షయ రహిత సమాజ నిర్మాణమే భారత్ ముక్త్ లక్ష్యమని సిహెచ్ఓ చరణ్ నాయక్ అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని బక్క హేమ్ల తండా గ్రామపంచాయతీలో ఆయుష్మాన్ ఆరోగ్య శివిర్ కార్యక్రమంలో భాగంగా చాతి ఎక్స్ రే శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధిని త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం వలన 2030 నాటికి దేశం మొత్తాన్ని క్షయ వ్యాధి రహితంగా మార్చడమే ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరం లక్ష్యమని తెలిపారు.రెండు మూడు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తెమడలో రక్త జీరలు,రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీ గా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టిబి పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ ఎక్రే శిబిరంలో 90 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి మనీషా, సీతారాంరెడ్డి, టిబి కోఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యవతి, శాంత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెం విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు!

మొదటిపేజీ తరువాయి

వారి చొరవతో నడిగూడెం సబ్‌స్టేషన్‌కు 8 ఎంవీఏ సామర్థ్యం గల భారీ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతో మండలంలో విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది.ఏర్పాటు పనులను పరిశీలించిన చైర్‌పర్సన్‌నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ పరిశీలించారు. విద్యుత్ సమస్యను మంత్రి, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల రైతులకు, ప్రజలకు విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఎలుగురి నాగరాజు, వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, దున్న లింగయ్య, నాగవరపు సరస్వతి, రాము, గుండు మహేందర్, కాసాని మాధవి, గోపినాథ్, నాజియా, రియాజ్, నాయకులు కాసాని వెంకన్న, గుండు శ్రీనివాస్, రుణబోతు శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పందిరి శ్రీనివాస్ రెడ్డి, తంగేళ్ల లింగయ్య, దనచారి విజయ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.విద్యుత్ శాఖ అధికారులు జి.వి. గణేష్, ఏ. శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, గురుస్వామి, శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



- పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారం అందించాలి
- గ్రామీణ పేదల సంఘం డిమాండ్

# చివ్వెంల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



**చివ్వెంల అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):**

వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి,పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని ఎండిపోయిన పంట పొలాలను సంఘం జిల్లా నాయకులు, కార్యకర్తలు పరిశీలించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య మాట్లాడుతూ గత మూడు నెలలుగా సరైన వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటలు,బోరుబావులు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో తాగునీరు,సాగునీటికి తీవ్ర కొరత ఏర్పడిందన్నారు.వర్షాభావ పరిస్థితులు రైతుల వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.జూలై నెలలో కురిసిన అరకొర వర్షాలను నమ్ముకుని రైతులు పత్తి, పెసర, కంది తదితర పంటలను సాగు చేశారని,ఆ తర్వాత వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.పెట్టుబడుల కోసం అప్పులు చేసిన రైతులు పంటలు చేతికందక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి చివ్వెంల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి బాధిత రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం నాయకులు భాషీపంగు సునీల్, అనంతుల ఎల్లయ్య, అంజయ్య, నారాయణరెడ్డి, షేక్ సైదులు, ధరావత్ వీరన్న, కట్టంగూరు వెంకటరావు, పంతం బ్రహ్మాచారి, భూక్య వెంకన్న, భూక్య చక్రం, భూక్య పెద్దవల్యా, సిగ వెంకన్న, చిన్నవల్యా తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల పిల్లల స్కాలర్‌షిప్ దరఖాస్తులపై అవగాహన

**ఆలేరు అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)**

బీడీ కార్మికుల పిల్లలకు ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్ పథకాలపై అవగాహన కల్పించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వెల్ఫేర్ కమిషనర్ రీగా సింగ్ చౌహాన్, ఆలేరు బీడీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిల, ఫార్మసీ ఆఫీసర్ రాజేష్, ఆలేరు మండల సిఎస్సి ప్రొప్రైటర్ పటేల్ వంశీ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీడీ కార్మికుల కుటుంబాలకు చెందిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునే విధానం, అవసరమైన ధ్రువపత్రాలు, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన వివరాలపై అవగాహన కల్పించారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.స్కాలర్‌షిప్ దరఖాస్తులపై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం అందేలా ప్రోత్సహించవచ్చని పేర్కొన్నారు. అర్హత కలిగిన బీడీ కార్మికుల కుటుంబాలు దరఖాస్తు ప్రక్రియపై సరైన సమాచారం తెలుసుకొని, అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా బీడీ కార్మికుల కుటుంబాల్లో విద్యా అవకాశాలపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేశారు.



## ఐలమ్మ విగ్రహానీ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్



**ఆలేరు అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)**

మెదక్ పట్టణ కేంద్రంలో ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంస చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల స్టడీ రాష్ట్ర కన్వీనర్ ఐ ఎన్ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా కేంద్రంలో వెల్కం బోర్డు దగ్గర గత నాలుగు సంవత్సరాల క్రితం వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా ఆవిష్కరణ చేసిన విషయం తెలిసిందే మెదక్ రజక కులస్తులు చాకలి ఐలమ్మకు సంబంధించిన అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో రజకులు చైతన్యవంతులై అయితున్నారని కొంతమంది అగ్రకుల అహంకారులు సహించలేక అక్టోబర్ 12 సోమవారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ముక్కలు ముక్కలుగా ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేయడం అంటే రజక కులస్తులపై దాడి చేయడమే అని ఆవేదన వ్యక్తం చేశారు ఇంకా ఈ సమాజంలో దొరల దుహంకారం అగ్రకుల అహంకారం రాజమేలుతున్నారని చెప్పడానికి సిగ్గుపడుతున్నామని పేర్కొన్నారు.



# నిలువు దోపిడీ చేస్తున్న కుశాల్ హోండా ఆలేరులో సర్వీస్ సెంటర్ యజమాన్యం

**ఆలేరు అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని బీసీ కాలనీలో ఉన్న కుషాలు ఉన్న సర్వీస్ సెంటర్ యజమాన్యం కస్టమర్ల దగ్గర సర్వీసింగ్ కోసం వెళ్తే నిరు దోపిడీ చేస్తున్నారని వినియోదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి రిపేరు చేయకుండా కేవలం ఆయిల్ చేంజ్ చేసి వాటర్ సర్వీసింగ్ చేసి దండిగా డబ్బులు దండు కుంటున్నారని వినియోగదారులు మండిపడు తున్నారు. కావున చిట్టి సర్వీస్ సెంటర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని కస్టమర్లకు న్యాయం జరిగే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని తదితర అధికారులను విజ్ఞప్తి చేస్తున్నామని వినియోగదారుడు ఆలేరు మున్సిపాలిటీకి చెందిన ఆరో వార్డు బహదూర్ పేట గొర్ల కాపరి సంఘం అధ్యక్షులు వట్టిపల్లి లక్ష్మణ్ విలేకరులకు సమాచారం ఇచ్చారు.



# డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయంలి

## - డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్

**ఆలేరు అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)**

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆలేరు మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి మోరిగాడి పృధ్వి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 24 ,25 26 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ రాష్ట్ర మహాసభలలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాల కల్పన వంటి సమస్యలపై చర్చించి, యువజన ఉద్యమ భవిష్యత్ కార్యాచరణను రూపొందించడంలో రాష్ట్ర మహాసభలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. యువతను ఐక్యం చేసి, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని యువత ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా చర్చించి, భవిష్యత్తు పోరాటాలకు దిశానిర్దేశం చేసేందుకు ఈ మహాసభలు తోడ్పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ అధ్యక్షుడు వ్యాపార ప్రసాద్, మహావీర్, నాగరాజు రాజకుమార్ కార్తీక్ కళ్యాణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గుడిపల్లి పంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా నూతన వస్త్రాలు

## - సర్వంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఉదారత

**దేవరకొండ, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి) :**

దసరా పండుగను పురస్కరించుకుని గుడిపల్లి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్, పది మంది వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను కానుకగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. "అందరూ బాగుండాలి.. అందరితో నేను ఉండాలి" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పండుగ వేళ అందరిలో ఆనందాన్ని పంచుకోవడం, పరస్పర స్నేహభావంతో ముందుకు సాగడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయ్ రెడ్డి, ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీనయ్య, వార్డు సభ్యులు ఎర్ర మహేశ్వరి, కత్తుల రమేష్, గోలి స్వామి, దారం సైదమ్మ, బోడ నాగరాజు, ఎర్ర వంశీకృష్ణ, గణపురం రాధిక, వట్టేపు శ్రీను, వడ్లపల్లి శ్రావణ్యతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది గోలి ఈశ్వర్, వడ్లపల్లి వెంకటరెడ్డి, భూతం యాదయ్య, కొమ్ము దుర్గయ్య, ఎర్ర వెంకటయ్య, బోడ వెంకటయ్య, గణపురం ముత్యాలు పాల్గొన్నారు.




# తల్లిదండ్రుల జ్ఞాపకాలను సేవతో చాటిన ఉపసర్పంచ్

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)**

మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామ ఉపసర్పంచ్ చిలుకల సంతోష్ యాదవ్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం దసరా పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు వస్త్ర కానుకలను పంపిణీ చేశారు. గ్రామ పారిశుధ్య నిర్వహణలో నిరంతరం సేవలందిస్తున్న కార్మికులను గౌరవిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# బీఎస్ఏ జాతీయ అవార్డుకు వంగపల్లి రమేష్ కుమార్ ఎంపిక

**నల్లగొండ అక్టోబర్ 13:**
**(ప్రజా జ్యోతి ప్రతినిధి)**






శాలిగౌరారం మండలం అంబారి పేట గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు వంగపల్లి రమేష్ కుమార్ బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) జాతీయ అవార్డుకు ఎంపి కయ్యారు. ఈ మేరకు మంగళ వారం హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యా లయంలో అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఎంపిక పత్రాన్ని అందుకున్నారు.కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అందించిన సేవలతో పాటు, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు రమేష్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో నవంబర్ 15న నిర్వహించనున్న బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ సదస్సులో ఆయన ఈ జాతీయ అవార్డును అందుకోనున్నారు.

# ఆలేరులో చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం విజయవంతం

**ఆలేరు, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)**

ఆలేరు హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం విజయవంతంగా జరిగింది. సంఘం నూతన పాలకవర్గం చైర్మన్ దాసి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి చేనేత సహకార సంఘం సభ్యులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం, సభ్యుల సమస్యలు, చేనేత రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. చేనేత కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు సంఘం పాలకవర్గం కృషి చేయాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. అనంతరం చేనేత సహకార సంఘం మాజీ చైర్మన్, హ్యాట్రిక్ విజయాలు సాధించిన నాయకుడు చింతకింది వెంకటేశ్వర్లు ఆరో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన సేవలను స్మరించుకున్నారు. చేనేత రంగానికి, సహకార సంఘానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జౌళీశాఖ ఏడిఓ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆలేరు మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్ చింతకింది



మురళి చేనేత వైస్ చైర్మన్ చింతకింది రంగా, కార్యదర్శి గాడిపెల్లి రమేష్, కోశాధికారి ఎలగందుల ఉమారుషి, సహాయ కార్యదర్శి బింగి నర్సింహులు, డైరెక్టర్స్ అంకం మల్లేశం, అందె రాములు, ఎలగందుల



పద్మ, బేతి భాగ్య, మాజీ కార్యదర్శి ఎలగందుల రామారుషి, మాజీ ఉపాధ్యక్షులు సామల రామనర్సయ్య, పద్మశాలి మండల అధ్యక్షులు సామల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కర్రె ఎల్లయ్య,పద్మసుదర్శన్, చింతకింది సత్యనారాయణ, చింతకింది రామానుజం, ఎలగందుల లక్ష్మి నారాయణ, రేగోటి వెంకటేష్ చింతకింది సిద్దులు,చింతకింది వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్.. పారదర్శకతకు పెద్దపీట

## చనుపల్లిలో గ్రామసభ నిర్వహణ..

## పనుల నాణ్యత, కూలీల హాజరుపై పరిశీలన

**అనంతగిరి, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహిం చారు. గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన ఉపాధి హామీ పనుల నాణ్యత, మేటీల హాజరు, కూలీల పనితీరు, పనుల పురోగతి తదితర అంశాలను సోషల్ ఆడిట్ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం అమలుతీరును సమీక్షించారు. కూలీలకు సకాలంలో ఉపాధి కల్పించడం, పనుల్లో పారదర్శకత పాటించడం, ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవడమే సోషల్ ఆడిట్ ముఖ్య ఉద్దేశమని అధికారులు, బృందం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ అభిప్రాయాలు, సమస్యలు, ఫిర్యాదులను సోషల్ ఆడిట్ బృందం దృష్టికి తీసుకువచ్చారు. పనుల నిర్వహణలో ఏవైనా లోపాలు గుర్తిస్తే వాటిని నమోదు చేసి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని బృందం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లా భూపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ నాగరాజ్, గ్రామ కార్యదర్శి రమాదేవి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# వల్లాలలో అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**నల్లగొండ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని శ్రీ పార్వతీ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో శివ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో 16వ నవరాత్రి ఉత్స వాలు ఘనంగా జరుగు తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు దేవాలయంలో కొలువైన అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ శివ సాయి రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి ఆధ్వర్యంలో అన్నప్రసాదం గ్రామస్థులకు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ పార్ట్నర్స్ కన్మంతరెడ్డి కేశవరెడ్డి, దోనూరి సత్తిరెడ్డి నర్సిరెడ్డి, ఆలయ పూజారి వావిలాల రామలింగ శర్మ, గ్రామ సర్పంచ్ భూపతి తిరుపతమ్మ-ఉపేందర్ గౌడ్, ఉప సర్పంచ్ రాగి దావీదు, మాజీ సర్పంచ్ భూపతి మంగమ్మ వెంకన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ మాధగోని కవిత రామలింగయ్య , శివ దుర్గా కమిటీ సభ్యులు, భవానీ మాలలు ధరించిన భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ

**.నల్లగొండ అక్టోబర్ 13: (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



శాలిగౌరారం మండలం తిరుమల రాయనిగూడెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్స వాల్లో భాగంగా ఈరోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తు లకు దర్శనమిచ్చారు. ఈ సంద ర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా చాడ రమేష్ రెడ్డి--ఝాన్సీ, చాడ సురేష్ రెడ్డి--కవిత దంపతులు వ్యవహరించారు. అలాగే స్వాములు వడ్లకొండ సతీష్, అరవింద్, విక్రమ్, శివ, నాగరాజు, నవీన్, తేజ పాల్గొన్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు.... గ్రామ సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు

**అనంతగిరి,అక్టోబర్ 13(ప్రజాజ్యోతి )**



అనంతగిరి మండల పరిధిలోని రఘునాథ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహానికి నిర్వహించిన పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామ దేవతల పూజలు ప్రజల్లో ఐక్యతను, సామాజిక సమగ్రతను పెంపొందిస్తాయని అన్నారు. అమ్మవారి కృపతో గ్రామంలో శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.మన సంప్రదాయ పండుగలను తరతరాలుగా కొనసాగించడం ద్వారా సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం దుర్గమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో కృషి చేసిన గ్రామ పెద్దలు, యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ శబరిమలలో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ

## ఏడో రోజు 250 మంది అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదం.. దాతలుగా బుర్రా పుల్లారెడ్డి, పసుమర్తి హరిప్రకాష్ దంపతులు

**అనంతగిరి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)**

అనంతగిరిలో కొలువైన తెలంగాణ శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏడో రోజు భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ సందర్భంగా సుమారు 250 మంది భవానీ మాలధారణ స్వాములు, మాతలు, అయ్యప్ప భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఏడో రోజు అన్నప్రసాద వితరణకు మహారాజపోశకులు శ్రీ బుర్రా పుల్లారెడ్డి--సుధారాణి దంపతులు, శ్రీ పసుమర్తి హరిప్రకాష్--ప్రత్యూష దంపతులు దాతలుగా వ్యవహరించారు. వారి సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం సజావుగా నిర్వహించారు.అన్నదానం మహాదానమనే భావనతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా అయ్యప్ప స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, ఆనంతుల ఉపేందర్, నారపరాజు వినయ్, అయితనబోయిన వెంకటేశ్వర్లు, పాలిక నరసింహారావు, లైన్‌మెన్ భాస్కర్, ఈదుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# వెంకట్రమాపురంలో గ్రామ సభ వివాదం!

## చాటింపు లేకుండా సభ నిర్వహించడంపై స్థానికుల అభ్యంతరం

## గ్రామసభకు చాటింపు అవసరం లేదని కార్యదర్శి చెప్పినట్లు సర్పంచ్ వెల్లడి

**అనంతగిరి, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)**




మండల పరిధిలోని వెంకట్రమా పురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభ వివాదానికి దారితీసింది.గ్రామసభ నిర్వహిస్తున్న విషయాన్ని ప్రజలకు ముందస్తుగా తెలియజేయలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో చాటింపు వేయకపోవడం, మైక్ ద్వారా ప్రకటన చేయకపోవడంతో చాలామంది గ్రామసభలో పాల్గొనే అవకాశం కోల్పోయారని వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

### సమాచారం ఇవ్వకుండానే సభ నిర్వహించారా?

గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అధికారిక సమాచారం అందకుండానే గ్రామసభ నిర్వహించారని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామసభ అనేది గ్రామ ప్రజలు తమ సమస్యలను ప్రస్తావించడంతో పాటు పంచాయతీ నిధులు, అభివృద్ధి పనులు, ఇతర స్థానిక అంశాలపై చర్చించే వేదిక. అలాంటి సభకు ప్రజలకు సమాచారం అందించకపోవడం వల్ల దాని ఉద్దేశం నెరవేరకుండా పోయిందని వారు అభిప్రాయపడుతున్నారు.

### కార్యదర్శి సమాధానంపై అభ్యంతరాలు

ఈ విషయమై గ్రామ కార్యదర్శి నాగలక్ష్మిని స్థానికులు ప్రశ్నించగా, మైక్ పరికరానికి ఛార్జింగ్ లేదని, గ్రామంలో చాటింపులు వేసేవారు అందుబాటులో లేరని చెప్పినట్లు సమాచారం. అయితే, ప్రజలకు సమాచారం అందించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎందుకు వినియోగించలేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. సాంకేతిక సమస్యలు ఉన్నప్పటికీ గ్రామసభకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు పేర్కొంటున్నారు. చాటింపు అవసరం లేదని కార్యదర్శి చెప్పారన్న సర్పంచ్ ఈ వ్యవహారంపై గ్రామ సర్పంచ్ జయరాజును వివరణ కోరగా, గ్రామసభకు చాటింపు అవసరం లేదని కార్యదర్శి చెప్పినట్లు ఆయన తెలిపారు. దీంతో గ్రామసభ నిర్వహణకు సంబంధించి పంచాయతీ అధికారుల మధ్య ఏ విధమైన నిర్ణయం తీసుకున్నారనే అంశంపై చర్చ మొదలైంది.

### పారదర్శకతపై ప్రశ్నలు

గతంలోనూ విధులకు సంబంధించి కార్యదర్శి నాగలక్ష్మి వ్యవహారశైలిపై విమర్శలు వచ్చినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజా ఘటనపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామసభల నిర్వహణలో ప్రజలకు ముందస్తు సమాచారం అందించి, గ్రామస్థుల భాగస్వామ్యాన్ని పెంచాలని కోరుతున్నారు.గ్రామసభ నిర్వహణపై వచ్చిన ఆరోపణలను సంబంధిత అధికారులు పరిశీలించి, వాస్తవాలను స్పష్టం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామ పాలనలో పారదర్శకతకు, ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కీర్తిశేషులు పగిడోజు శంకరాచారి కుటుంబానికి బీజేపీ పరామర్శ

**నల్లగొండ అక్టోబర్ 13:( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల అకాల మరణం చెందిన కీర్తిశేషులు పగిడోజు శంకరాచారి కుటుంబ సభ్యులను ఏదుల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేసి, వారికి అండగా నిలిచారు. శంకరాచారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ శాలిగౌరారం మండల ఉపాధ్యక్షులు మేడిపల్లి పాండురంగం, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు వేముల ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షులు బీరం రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాచర్ల శంబులు, 105వ బూత్ అధ్యక్షులు భీమనబోయిన సైదులు, తాడోజు ఈశ్వరాచారి, పల్స వెంకన్న, గజ్జి రవి, దొరపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ పట్టణంలో ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు

**నార్సింగ్ పల్లి, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):**

విగ్రహ ధ్వంసం రజకుల ఆత్మగౌరవంపై దాడే!మెదక్ జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు మెదక్ రజక కులస్తులు అనేక కార్యక్రమాలు చేస్తూ చైతన్యవంతులైతున తీరును కొందరు వ్యక్తులు సహించలేక నిన్న సోమవారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ముక్కలు ముక్కలుగా ధ్వంసం చేసిన కుల అహంకార దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు తెలంగాణ పోరాటంలో అమరులైనట్టి చాకలి ఐలమ్మ గారిని విగ్రహం ధ్వంసం చేయడం అంటే అగ్రకుల అస్తులు ఓర్వలేకనే చేశారని రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేయడమంటే రజక కులస్తుల ఆత్మాభిమానంపై దాడే అని ఆవేదన వ్యక్తం చేశారు.



# 17 ఏళ్ల బాలిక అదృశ్యం

## నేరేడుమెట్‌కు చేరుకోని కళ్యాణి..

## ఆచూకీ కోసం తల్లిదండ్రుల ఆవేదన

**ఆలేరు, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)**

జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన దేవరాజు కళ్యాణి (17) అదృశ్యమైంది. ఆలేరు మండలం మందనపల్లి గ్రామం నుంచి హైదరాబాద్‌లోని నేరేడుమెట్‌కు వెళ్తున్నానని చెప్పి ఈ నెల 13న ఉదయం 8:30 గంటలకు బయలుదేరిన ఆమె ఇప్పటివరకు గమ్యస్థానానికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

**అక్క ఇంటి నుంచి బయలుదేరిన బాలిక**

దేవరాజు రామచంద్రర్‌కు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె రేణుకకు మందనపల్లి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైంది. ఈ నెల 4న చిన్న కుమార్తె కళ్యాణి తన అక్క ఇంటికి వచ్చింది. ఈ నెల 13న హైదరాబాద్‌లోని నేరేడుమెట్‌లో ఉంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్తున్నట్లు చెప్పి అక్కడి నుంచి బయలుదేరింది. ఇప్పటివరకు కళ్యాణి తల్లిదండ్రుల వద్దకు చేరుకోకపోవడంతో పాటు ఫోన్ ద్వారా కూడా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. బంధువులు, స్నేహితుల వద్ద విచారించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు.

**బాలిక ఆనవాళ్లు**

- పేరు: దేవరాజు కళ్యాణి- వయస్సు: 17 సంవత్సరాలు- తండ్రి



పేరు: దేవరాజు రామచంద్రర్- నివాసం: లింగంపల్లి గ్రామం, బచ్చన్నపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా- దుస్తులు: వంకాయ రంగు ఫ్రాక్, తెలుపు రంగు చున్నీతమ కుమార్తె ఆచూకీ కనుగొని సురక్షితంగా తమ వద్దకు చేర్చాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. బాలిక ఎక్కడైనా కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరుతున్నారు.

# తీదేడు గ్రామంలో గ్రామసభ

- సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం:సర్పంచి స్వప్న

**చింతపల్లి అక్టోబర్ 13(ప్రజాజ్యోతి)**

గ్రామాభివృద్ధి,ప్రణాళికలు,ప్రభుత్వ పథకాలు పలు అంశాలపై గ్రామసభలోనే చర్చ సాగుతోంది. గ్రామాభి వృద్ధి గ్రామసభలో తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. తీదేడు గ్రామంలోని మంగళవారం సర్పంచి అధ్యక్షునతో గ్రామసభ గ్రామపంచాయతీ వద్ద నిర్వహించారు.సభలో గ గ్రామాభివృద్ధి కోసం పలు అంశంపై చర్చించారు.ముఖ్యంగా గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల అభివృద్ధి.అంతర్గత రోడ్లు,డ్రైనేజి,తాగునీటి సమస్యలు,పరిశుభ్రత కార్యక్రమాలపై చర్చ జరిగినట్లు సర్పంచి ఉలపాల స్వప్న శేఖర్ రెడ్డి తెలిపారు.గ్రామాభివృద్ధితో పాటు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కామే ప్రధాన లక్ష్యమన్నారు.గ్రామంలో గుర్తించని సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని గ్రామస్తులను సర్పంచి కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్,వార్డు సభ్యులు మరియు అంగన్వాడీ టీచర్లు ఆశావర్కర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురంలో దేవీ నవరాత్రులు అన్నదాన కార్యక్రమం

## అమ్మవారి విగ్రహం, అన్నప్రసాద దాతలు

## ఉయ్యాల శ్రవణ్ - విజిత

**పెన్‌పహాడ్, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి) :**

మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గామాత దేవీ నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. స్థానిక భవాని కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు ఈ ఏడాదితో విజయవంతంగా పదవ వార్షికోత్సవానికి చేరుకోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది.ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భవాని మాత ఫౌండేషన్ వ్యవస్థాపకులు గాయం సురేందర్ రెడ్డి హాజరయ్యారు.ఆలయానికి చేరుకున్న అతిథులకు భవాని కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నేతలు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. భక్తిభావం మానసిక ప్రశాంతతకు దోహద పడు



తుందని పేర్కొన్నారు.ఈ ఏడాది దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి విగ్రహం, అన్నప్రసాద వితరణకు దాతలుగా ఉయ్యాల శ్రవణ్ - విజిత దంపతులు వ్యవహరించి తమ భక్తి చాటుకున్నారు. దాతల ఉదారతను, కార్యక్రమ నిర్వాహకులైన భవాని కమిటీ సభ్యులను గ్రామస్తులు, భక్తులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ అన్నదాన మహోత్సవానికి ధర్మపురం గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల నుండి భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మాల ధారణ స్వాములు స్థానిక ప్రజాప్రతినిధులు, భవాని కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.